క్లుప్తంగా

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గార్లదిన్నె: యర్రగుంట్ల ,ముకుందాపురంలో గురువారం ఉదయం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఎస్పీని కలసిన ఎమ్మెల్యే వైవీఆర్


జిల్లా ఎస్పీకి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లుటౌన్: జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కెకెఎస్.అన్బురాజన్‌ను గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఆయనను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుళ్ల ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరారు.

గొర్రెల పెంపకంపై నేడు అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం: స్థానిక చెరువు కట్ట వద్ద ఉన్న షిర్డీసాయి కల్యాణ మండపంలో గురువారం జాతీయ లైవ్ స్టాక్ మిషన్(గొర్రెల పెంపకం)పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు పశుశాఖ ఏడీ డాక్టర్ రత్న కుమార్ తెలిపారు. సదస్సుకు బ్యాంక్ అధికారులు, అధికారులు హాజరవుతున్నారన్నారు. బీకేఎస్, శింగనమల, నార్పల మండలాలకు చెందిన నిరుద్యోగ యువత, రైతులు పాల్గొనాలని కోరారు.

ధీశాలి గూళ్లపాలెం హంపన్న


హంపన్న సమాధి వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుత్తి: బ్రిటిష్ సిపాయిలపై తిరగబడి స్త్రీల మానప్రాణాలను కాపాడిన ధీశాలి గూళ్లపాలెం హంపన్న అని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని హంపన్న సమాధి వద్ద బుధవారం హంపన్న ఘాట్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇస్మాయిల్, విరూపాక్షిరెడ్డి, గౌరవాధ్యక్షుడు శ్రీకరం గోవిందరాజులు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ పీరా, ప్రముఖ సామాజిక కార్యకర్త ఆముదాల గిరిధర్, రైల్వే ఏడీఈఎన్ ప్రమోద్‌కుమార్ రావు, ప్రభాకర్, డాక్టర్ బ్రహ్మారెడ్డి హంపన్న సమాధి వద్ద నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ హంపన్నను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని వక్తలు పేర్కొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ నూతన కమిటీ ఏర్పాటు

గుత్తి: పట్టణంలోని శ్రీసాయి జూనియర్ కాలేజీలో బుధవారం ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్ సమక్షంలో నూతన పట్టణ కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఖాజా బందేనవాజ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దబాబు, ఉపాధ్యక్షులుగా ఉపేంద్ర, శివ సాయి మరో 21 మంది సభ్యులను ఎన్నుకున్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

బాధితురాలికి ఆర్థికసాయం


బాధితురాలికి నగదు అందిస్తున్న దృశ్యం

పామిడి: స్థానిక సంత మార్కెట్ వీధికి చెందిన రాజు కుమార్తె, మానసిక వ్యాధిగ్రస్తురాలు సోను వైద్యం కోసం అభయ బ్లడ్ డోనర్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రూ.70 వేలు నగదు అందించారు. సంస్థ సభ్యులు షామీర్, అఖిల్, నవీన్, పురుషోత్తమ్, విజయ్, రవితేజ, రఘు, నరేష్, బాబా పాల్గొన్నారు.

కూలీలందరికీ పనులు కల్పించండి


మాట్లాడుతున్న ఏపీడీ వెంకటరత్నం

యల్లనూరు: మండలంలోని ఉపాధి కూలీలందరికీ పనులు కల్పించాలని ఏపీడీ వెంకటరత్నం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ మండలవ్యాప్తంగా పండ్ల మొక్కల పెంపకంపై దృష్టి సారించాలన్నారు. పనులు గుర్తింపు కోసం గ్రామసభ నిర్వహించాలన్నారు. పనులకు రాకున్న మస్టర్లలో కూలీల పేర్లు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎంపీడీఓ వీరరాజు, ఏపీఓ షబ్బీర్‌బాషా, ఈసీ బబ్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. బుధవారం గూగూడు, నడింపల్లి, ముగేతిమ్మంపల్లి, రంగాపురం, జంగంరెడ్డిపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో పేదల కష్టాలను స్వయంగా చూసిన జగనన్న వారి అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ నిట్టూరు రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, ఎంపీపీ నాగేశ్వరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికారి ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప పాల్గొన్నారు.


వృద్ధురాలికి సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి


రంగాపురంలో పర్యటిస్తున్న ప్రభుత్వ విద్యాసలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

ఫొటోలో కనిపిస్తున్న మహిళ పేరు మాధవి.



ఈమె భర్త నాగేష్ రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మరణించాడు. కూలి పని చేస్తూ పిల్లలను చదివిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమె కుటుంబానికి వైఎస్సార్ బీమా ద్వారా రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణానికి రూ.1,80,000, పింఛన్ రూ.95,500, రైతు భరోసా రూ.59,500, అమ్మఒడి రూ.56,000, ఆసరా రూ.2,076, విద్యా దీవెన రూ.1,892, సున్నావడ్డీ రూ.1,911, వసతి దీవెన రూ.600 చొప్పున మొత్తం రూ.5,97,479 లబ్ధి చేకూరింది. అన్ని విధాలుగా అండగా ఉన్న జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని ఆమె చెబుతోంది.

సచివాలయాలతో గ్రామాల్లోనే సేవలు


పెద్దపొదమలలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రికలైన గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు గ్రామాల్లోనే ప్రభుత్వ సేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పెద్దపొలమడలో బుధవారం సచివాలయ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడమే కాకుండా, ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతున్నాయన్నారు. వాటి ద్వారా పాలన ఎంత సులువుగా మారిందో ప్రజలకే బాగా తెలుసన్నారు. ప్రభుత్వ శాఖలకు సొంత భవనాలను ప్రతి పంచాయతీలో నిర్మించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు ఇంకా ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను సైతం గ్రామ పంచాయతీల్లోనే ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ పాలన చేరువ చేసిన ముఖ్యమంత్రిని ఇప్పటి వరకు దేశంలో ఎవరినీ చూడలేదన్నారు. ప్రభుత్వం అందించే అన్ని రకాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. భవిష్యత్తులో మరిన్ని మేళ్లు ప్రజలు చూస్తారని, ఇవి కేవలం ఇచ్చిన మాటపై నిలబడే జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు. ఎంపీడీఓ రంగారావు, తహసీల్దార్ మునివేలు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా విద్యుత్ సరఫరా


సబ్‌స్టేషన్ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వైవీఆర్

గుంతకల్లు: నియోజకవర్గంలో మరింత మెరుగైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కసాపురం రోడ్డు సమీపంలో రూ.2.50 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు బుధవారం భూమిపూజ చేశారు. ట్రాన్స్‌కో ఎస్ఈ సురేంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, కౌన్సిలర్ మెహరున్నీసాబేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలోని సత్యనారయణపేట, ఫక్కీరప్పకాలనీ, అంజలినగర్, మారుతినగర్, చెన్నప్పకొట్టాల, సిద్దార్థనగర్ తదితర ప్రాంతాలకు కసాపురం సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఓవర్ లోడ్‌తో కరెంట్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమంలో ఈ ప్రాంతవాసులు విషయాన్ని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. నియోజకవర్గంలో నెల కొన్న విద్యుత్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. స్పందించిన ప్రభుత్వం గుంతకల్లు మండలం ఓబుళాపురం, పామిడి మండలం పాళ్యంతో పాటు గుంతకల్లులోని సత్యనారయణపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే ఓబుళాపురం, పాళ్యం వద్ద సబ్‌స్టేషన్ పనులు కొనసాగుతున్నాయని, మరో నెల రోజుల్లో నిర్మాణం పూర్తవుతుందన్నారు. నియోజకవర్గంలోని ఖాదర్‌పేట, ధర్మపురం గ్రామాల్లో విద్యుత్ స్టేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు టిడ్కో ఇళ్లకు గుంతకల్లులోని దోనిముక్కల వద్ద మరో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ట్రాన్స్‌కో డీఈ రాజశేఖర్, డీఈఈ ఏ.రంగస్వామి, ఏఈలు రవిచంద్ర. రఘునందన్, చంద్రశేఖర్, అబ్దుల్‌మన్నన్, వీరశైవ లింగయాత్ డైరెక్టర్ పాటిల్‌యుగంధర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఎన్.భీమలింగప్ప, జీ.దేవేంద్రప్ప, కౌన్సిలర్లు ఉడిదాల ప్రభాకర్, మాచర్లశివ, సుమోబాషా, నగేష్ ఉన్నారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోండి

బుక్కరాయసముద్రం: జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని జెడ్పీటీసీ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం సిద్దరాంపురం రోడ్డు సమీపాన ఉన్న జగనన్న కాలనీల్లో నిర్మిస్తున్న ఇంకుడు గుంతలను పరిశీలించారు. హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, చెదుల్ల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

గుంతకల్లు: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రూరల్ సీఐ మహేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక శ్రీ శంకరనందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ సైబర్ నేరాల నుంచి ఎలా రక్షణ పొందాలో తెలియజేశారు. ఫేస్‌బుక్, వాట్సప్, ఇన్‌స్టాగామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత ఫొటోలు, సమాచారం పోస్టులు చేయవద్దన్నారు. అపరిచితులకు ఓటీపీ, బ్యాంకు ఖాతా నంబర్లు చెప్పరాదన్నారు. ఎస్ఐ వేణుగోపాలుడు, ప్రిన్సిపాల్ బి.గోపాల్, ఎన్ఎస్ఎస్ పీఓ బుశెట్టి కృష్ణయ్య, అధ్యాపకులు వెంకటసుబ్బమ్మ, శ్రావణి, డాక్టర్ సుభాషిణి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పశువైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

శింగనమల: పశువైద్య సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ డీడీ రమేష్ రెడ్డి సూచించారు. బుధవారం వెస్ట్ నరసాపురం గ్రామంలో డ్వామా ఆధ్వర్యంలో పశు వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. డ్వామా ఏపీడీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ వాటర్‌షెడ్ కింద రైతులకు ఎన్నో ఉపయోగకరమైన పనులు కల్పిస్తున్నామన్నారు. అనంతరం ఆనారోగ్య ఎదకురాని, చూలు నిలవని పశువులకు వైద్యం అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు తాపించారు. పాడి రైతులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. ఏపీడీ కృష్ణచైతన్య, పీఓ ఈశ్వరయ్య, టీఓలు నారాయణ, గంగాధర్, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈఓ సుధాకర్, ఏడీఏ పద్మనాభం, మౌనప్రియ, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

1533 మంది రైతులకు రిజిస్ట్రేషన్

పుట్లూరు: రబీలో సాగు కోసం మండలంలో బుధవారం 1,533 మంది రైతులు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసినట్లు ఇన్‌చార్జ్ ఏఓ శ్రీనాథరెడ్డి తెలిపారు. మండలవ్యాప్తంగా 2,259 క్వింటాళ్ల కోసం నమోదు చేసుకున్నారన్నారు.

మాంసపు దుకాణాలు తనిఖీ చేయండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని మాంసపు దుఖాణాలు తనిఖీ చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునను మాల మహానాడు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల రామాంజినేయులు కోరారు. కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు.

చేపల చెరువు వేలం

యల్లనూరు: మండల కేంద్రంలోని చెరువులో చేపలు పట్టేందుకు బుధవారం పంచాయతీ కార్యాలయం వద్ద మత్స్యశాఖ అభివృద్ధి అధికారి పక్కీరప్ప ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. చిన్ననారాయణ అనే వ్యక్తి రూ.55 వేలకు వేలం దక్కించుకున్నాడు.సర్పంచు పెద్ద ఓబులమ్మ పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్టు

యల్లనూరు: మండల కేంద్రంలో మద్యం విక్రయిస్తున్న కమల పీరాను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 28 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్ఐ సంపత్‌కుమార్ తెలిపారు.

ఉపాధ్యాయురాలిగా మారిన ఎంపీపీ


విద్యార్థులకు పాఠం బోధిస్తున్న ఎంపీపీ

గుత్తి రూరల్: ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి ఉపాధ్యాయురాలిగా మారారు. బుధవారం పెద్దొడ్డి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపీపీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాఠశాలలోని తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు పాఠాలను బోధించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకంలోని పలు ప్రశ్నలు అడిగారు. అలాగే బోర్డుపై రాసి విద్యార్థులకు చదువు చెప్పారు. ప్రైవేటు పాఠశాల కరస్పాండెంట్ అయిన ఎంపీపీ విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయుడు రాజేష్, ఎంపీటీసీ వీరన్నగౌడ్ ఉన్నారు.

జగనన్న పాలనలో పేదలకు న్యాయం


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: జగనన్న పాలనలో పేదలకు న్యాయం జరుగుతోందని వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన సజ్జలదిన్నె, గంగాదేవిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయాల ఏర్పాటుతో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను దరిచేర్చిన ముఖ్యమంత్రి దేశంలో ఒక్క జగనన్న మాత్రమే అన్నారు. . ప్రజా సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న జగనన్నను మరో మారు 2024 ఎన్నికల్లో దీవించాల్సిన అవసరం మనందరిపై ఉందని ప్రజలకు తెలియజేశారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, గంగాదేవి పల్లి సర్పంచ్ హనుమంతరెడ్డి, జెడ్పీటీసీ రమణమ్మ, మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు


వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి స్థానికులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి వద్దే పథకాలను అందిస్తున్నామన్నారు. సామాన్యులకు సంక్షేమ పథకాలను అందించడమే వైఎస్.జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దూదేకుల బాబయ్య, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఆర్‌సీ ఓబుళరెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు మనోజ్, నాయకులు పేరం ప్రతాప్‌రెడ్డి, ఓబులేసు రెడ్డి, సూర్యప్రభాకర్‌బాబు, పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల డిమాండ్లు తీర్చాలి


గుత్తి: పోస్టాఫీస్ వద్ద బైఠాయించిన జీడీఎస్ ఉద్యోగులు

గుత్తి: గ్రాట్యూటీ రూ.5 లక్షలకు పెంచాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం జీడీఎస్ ఉద్యోగులు సమ్మె చేశారు. కోటలోని ప్రధాన పోస్టాఫీసు వద్ద బైఠాయించారు. ఉద్యోగులు ఎండీ అన్వర్, శ్రీనివాసులు, ఆంజనేయులు, జయరామిరెడ్డి, జైనుబీ, నాగేశ్వరరావు, బాబా ఫక్రుద్దీన్, అనంతమ్మ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : డిమాండ్లు తీర్చాలని కోరుతూ తపాలా ఉద్యోగులు బుధవారం తపాలా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుటీ 5 లక్షలకు పెంచాలని , గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఆదినారాయణ, నాగరాజు, రామ్మోహన్, యశ్వంత్, రాజేశ్వరి, సుమిత్ర, దస్తగిరి, వెంకటరమణారెడ్డి, ముత్యాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: స్థానిక పోస్టాఫీసులో బుధవారం తపాలా ఉద్యోగులు సమ్మె చేపట్టారు. జీడీఎస్ నాయకులు నాగేంద్రబాబు, రామాంజనేయులు, అరుణ్, రాజ కుళ్ళాయప్ప, సురేష్‌కుమార్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాడికి: తమ డిమాండ్లు తీర్చాలని కోరుతూ బుధవారం తపాలా ఉద్యోగులు మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రోజుకు 8 గంటల పని కల్పించాలని కోరారు.

శింగనమల: తమ డిమాండ్లు తీర్చాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు బుధవారం పోస్టాఫీస్ వద్ద సమ్మె చేపట్టారు. ఉద్యోగులు సత్యమూర్తి, బాలక్రిష్టారెడ్డి, నరేష్, క్రిష్టయ్య, సాయికుమార్ నాయక్, భాగ్యలక్ష్మి, దీపిక పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రక్ష.. జగనన్న ఆరోగ్య సురక్ష

నార్పల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజారోగ్యానికి రక్షగా నిలుస్తోందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గూగూడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని వారు ప్రారంభించారు. హెల్ప్ డెస్క్, స్పాట్ సర్వీస్, కేస్ షీట్ సెంటర్, డాక్టర్ అలాట్మెంట్ డెస్క్, ఆరోగ్యశ్రీ రెఫరల్ కౌంటర్, మందుల పంపిణీని పరిశీలించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీపై అధికారులతో ఆరా తీశారు. రోగులకు ఏ రకమైన సేవలు అందిస్తున్నారని స్పెషలిస్ట్ డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా నిలపాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరితపిస్తున్నారన్నారు. జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మిద్దె కుళ్లాయప్ప, ఎంపీపీ నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ మల్లేశ్వరయ్య పాల్గొన్నారు.

గుత్తి రూరల్: పెద్దొడ్డి విలేజ్ హెల్త్ క్లినిక్‌లో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. బేతాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు సందీప్‌యాదవ్, దేవేంద్రనాయక్ రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. ఎంపీడీఓ శివాజీరెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: జూటూరులో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్ కళ్యాణ్ కుమార్ బృందం దాదాపు 497 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. మండల స్పెషలాఫీసర్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీడీఓ రామకృష్ణ, తహసీల్దార్ లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.


గార్లదిన్నె: మందులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీ దేవి

యాడికి: మండల కేంద్రంలోని నం:2 సచివాలయం వద్ద బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించిన మందులు అందించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మినారాయణ, ఎంఈఓ ధనలక్ష్మీ, వైద్యులు అప్పయ్య, పరమేశ్వర పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : మేడిమాకులపల్లి పాత గ్రామ పంచాయితీ కార్యాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు అమర్‌నాథ్, శ్రీనివాసులరెడ్డి, త్రివేణి 207 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగభూషణ, ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

పామిడి: గజరాంపల్లిలో బుధవారం సర్పంచ్ రంగమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. డాక్టర్లు వీ సుధాకర్, మౌనిక, మనిష, అష్మాపర్వీన్, అమర్‌నాథ్ 250 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డీఎంహెచ్‌ఓ భ్రమరాంబాదేవి, జెడ్పీటీసీ ఎల్ శోభారాణి, మండల స్పెషలాఫీసర్ అప్పాజీరావు, ఈఓఆర్డీ బీవీ శశికళ పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గార్లదిన్నె: కల్లూరు–2 గ్రామ సచివాలయ పరిధిలోని బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. పీహెచ్‌సీ డాక్టర్లు గౌతమి, దిలీప్‌కుమార్, చిన్నపిల్లల డాక్టర్ ఫణిశంకర్, జనరల్ సర్జన్ కరుణాకర్ రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఈబీదేవి శిబిరాన్ని పరిశీలించారు. వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి,తహసీల్దార్ ఉషారాణి పాల్గొన్నారు.

తాడిపత్రి: స్థానిక ఎంఈఓ కార్యాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. వైద్యులు సుమన్, యశస్విని, కేశవానంద, మాగేస్‌కుమార్, దేదీప్య రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. వైఎస్సార్‌సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి హాజరై రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం రోగులకు కేస్ షీట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఎంపీడీఓ రంగారావు, తహసీల్దార్ మునివేలు, ఎంఈఓ నాగరాజు, ఈఓఆర్డీ జిలాన్‌బాషా, జెడ్పీటీసీ రమణమ్మ పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

గుత్తి రూరల్: మాముడూరులో ఓ యువకుడు బుధవారం ఆత్మహత్యకు యత్నించాడు. పోలీసులు తెలిపిన వివరాలు..గ్రామానికి చెందిన సంజీవయ్య కొన్ని నెలలుగా కుటుంబ సమస్యలతో పాటుగా అనారోగ్యం బాధపడుతున్నాడు. ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో విష గుళికలు మింగాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతడిని కుటుంబసభ్యులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు అనంతపురం తీసుకెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పెద్దపప్పూరు: మండలంలోని గార్లదిన్నెలో బుధవారం రమేష్ రెడ్డి అనే వ్యక్తి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు యత్నించాడు.అపస్మారకస్థితిలో ఉన్న అతన్ని స్థానికులు తాడిపత్రి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు 108లో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. కుటుంబ సమస్యల కారణంగానే ఆత్మహత్య యత్నించినట్లు సమాచారం.

వదంతులు నమ్మొద్దు

యాడికి: కెనరా బ్యాంకు లావాదేవీలపై వదంతులు నమ్మవద్దని యాడికి కెనరా బ్యాంకు మేనేజర్ మధుసూదన్‌కుమార్ కోరారు. బుధవారం బ్యాంకులో ఆయన విలేకరులతో మాట్లాడారు. మహిళా సంఘాల ఖాతాల నుంచి అమౌంట్ కట్ అవుతోందని కొన్ని పేపర్లలో వస్తున్న కథనాలపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బ్యాంకు నిబంధనల మేరకు క్రెడిట్ గ్యారంటీ పథకం కింద మాత్రమే అమౌంట్ కట్ అవుతుందన్నారు.